క్లుప్తంగా

నేడు సచివాలయ కన్వీనర్ల సమావేశం

సత్యవేడు: పట్టణంలోని భేరిశెట్టి కల్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్ల సమావేశం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె. సునీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆదిమూలం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఏడు మండలాల గ్రామ సచివాలయ కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా సరస్వతీ పూజ



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది. తొలుత సరస్వతీ పూజను నిర్వహించారు. ఉపాధ్యాయుల నుంచి దీవెనలు అందుకున్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

పిచ్చాటూరు: నాగలాపురం మండలంలో కొత్తగా నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియామక పత్రాలు పంపిణీ చేశారు. అలాగే పిచ్చాటూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు ప్యాడ్స్ అందజేస్తున్న హెచ్‌ఎం

వరదయ్యపాళెం: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు విమలకుమారి అన్నారు. శుక్రవారం ఉదయం పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించి విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. పెద్ద పాండూరు పాఠశాల పూర్వ విద్యార్థి సూర్య ప్యాడ్లను వితరణగా అందజేశారు.


వేలంతో రూ.41 వేలు ఆదాయం

ఏర్పేడు: మండలంలోని ఎండీ పుత్తూరు పంచాయతీకి వాణిజ్య సముదాయాల గదుల వేలం ద్వారా రూ.41,400 ఆదాయం చేకూరింది. సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో మూడు గదులను ఓ ఏడాదికి వేలం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వేలంలో వీటిని దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీవుల్లా, వేలందారులు పాల్గొన్నారు.

డాక్టర్ రమేష్ సేవలు మరువలేం

శ్రీకాళహస్తి: పట్టణ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి డాక్టర్ రమేష్ సేవలు మరువలేమని ఆస్పత్రి వైద్యులు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన చర్మ వైద్య నిపుణులు సుదీర్ఘకాలం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యసేవలు అందించారు. శుక్రవారం పదవీ విరమణ పొందారు. దీంతో ఆస్పత్రి అధికారులు రమేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్ చంద్రమోహన్ రెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు, నిచ్చెన వితరణ



వీధిలైట్లు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మి

ఏర్పేడు: మండలంలోని చెన్నంపల్లిలో శుక్రవారం సర్పంచ్ తిరుమల లక్ష్మి ఆధ్వర్యంలో వీధిలైట్లు, నిచ్చెన వితరణగా అందించారు. గాజులమండ్యం పారిశ్రామిక వాడలోని నైల్ లిమిటెడ్ కర్మాగారం యాజమాన్యం సర్పంచ్ విన్నపం మేరకు 100 వీధిలైట్లు, అల్యూమినియం నిచ్చెనను వితరణ చేశారు. వాటిని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అర్జున్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనుల అడ్డగింత

వరదయ్యపాళెం: పెద్ద పాండూరు రెవెన్యూలో గల ముట్టంగితిప్ప వద్ద పురావస్తుశాఖకు కేటాయించిన 60 ఎకరాల భూముల్లో ప్రహరీ గోడ నిర్మాణాన్ని సుబ్బానాయుడుకండ్రిగ గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు.



ముట్టంగితిప్ప వద్ద పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

మహిళా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు.దాయన శుక్రవారం మండలంలోని తొట్టంబేడు సచివాలయం -1 పరిధిలోని తొట్టంబేడు, బీడీ కాలనీ,శ్రీరామనగర్ కాలనీ, చెరుకు రాగప్పనాయుడు కండ్రిగ గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై పెద్ద గజమాలతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రారంభించి నేటికి 100 రోజులు కావడంతో గ్రామస్తుల సమక్షంలో కేట్ కట్ చేసి గ్రామస్తులతో ఆనందం పంచుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ప్రతి ఇంట ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి మంగళ హారతులు పట్టారు. ఎమ్మెల్యే జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొంత మంది పింఛన్లు, రోడ్లు సక్రమంగా లేవని ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అర్హత ఉన్న వారికి వెంటనే పింఛన్లు, రోడ్లు వేయాలని అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వారికి తెలియజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు గాని, మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డికి తెలియజేయాలని సూచించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేదానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు, పాలకమండలి సభ్యులు భాస్కర్, సర్పంచ్ సుబ్బయ్య, జెడ్పీటీసీ అర్చనాదేవి, మునిరత్నం, వైస్ ఎంపీపీ గెరటారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి భక్తవత్సలం, ఎంపీడీవో తరుణాక్షిరెడ్డి, తహసీల్దార్ సుధీర్‌రెడ్డి, సీఐ విక్రమ్, ఎస్‌ఐ రాఘవేంద్ర, నాయకులు రవి, వెంకి, మీనాక్షి, గంగాధరం సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు





హాజరైన మహిళలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పురపాలకసంఘ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీఎం చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 50,276 మంది మహిళలకు రూ.51.40 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమకానుందని చెప్పారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడానికి జగనన్న అడుగులు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీనాయక్, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, వాసునాయుడు, లోకేష్ యాదవ్, బియ్యపు పవిత్రారెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మునిరత్నం, కందాటి ఈశ్వర్‌రెడ్డి, పసల సుమతి, సునీతసింగ్, పాండు, రమేష్, కల్యాణి, సాగిరాణి, రుషేంద్రమణి, ధనలక్ష్మి, మాధవయ్య, హరినాయుడు, కృష్ణయ్య, విజయ భాస్కర్, మణి, చెంచయ్య, రవి, గోరా, ఫజల్, పులి రామచంద్ర, యతిరాజులు, అస్లాం, భక్తశంకర్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

మధుసూదనరావుకు సన్మానం

సహకార సంస్థలను బలోపేతం చేయడానికి ఈ నెల 24 నుంచి 31వ తేదీ వరకు సుమారు 32 గ్రామాల్లో 1,100 మంది పాల ఉత్పత్తిదారులకు పాల సరఫరా సంఘం చైర్మన్ మధుసూదనరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. దీంతో శుక్రవారం ఆయన్ను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.

క్షయ వ్యాధిపై అవగాహన అవసరం



తిరువట్యంలో ర్యాలీ

నారాయణవనం: క్షయ వాధిపై అవగాహన కలిగి ఉంటే ప్రారంభ దశలో గుర్తించి పూర్తిగా కోలుకునే అవకాశం ఉంటుందని మండల వైద్యాధికారి దర్శిత్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిరువట్యంలో అవగాహన సదస్సును, ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తరచూ దగ్గుతో ఇబ్బంది పడుతున్న వారు వైద్య పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. సర్పంచ్ నాగూరు, కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష రేషన్ బియ్యం పట్టివేత

ఏర్పేడు: మండలంలోని సదాశివపురం వద్ద అక్రమంగా తరలిస్తున్న రూ.1,04,400 విలువ చేసే రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి శుక్రవారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు, ముందస్తు సమాచారం మేరకు లగేజీ వ్యానును సదాశివపురం వద్ద పోలీసులు ఆపారు. అందులో 2,900 కిలోల బరువు కలిగిన 80 రేషన్ బియ్యం బ్యాగులను గుర్తించారు. వీటి విలువ రూ.1,04,400 ఉంటుందన్నారు. వ్యానుతోపాటు కంపా అనిల్, రాజేష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న లగేజీ వ్యాను, రేషన్ బియ్యాన్ని ఆర్‌ఐ సంతోష్‌సాయికు అప్పగించి కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోండి

రేణిగుంట: మండలంలోని సీఆర్ఎస్ కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని బాధిత కార్మికులతో కలసి సీఐటీయూ నాయకులు రేణిగుంట సీఆర్ఎస్ మెయిన్ గేటు వద్ద శుక్రవారం ధర్నా చేశారు. హౌస్ కీపింగ్‌లో 15ఏళ్లుగా పని చేస్తున్న 35 మంది కార్మికులను నూతన కాంట్రాక్టర్ అర్ధంతరంగా నిలిపేసి జీవనోపాధి లేకుండా చేశారని సీఐటీయూ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యలను ఉపసంహరించుకుని మహిళా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటరమణ, పద్మమ్మ, శివానందం, ధరణి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

పదిలో విద్యార్థులు సత్తా చాటాలి

ఏర్పేడు: పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో సత్తా చాటాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సిపాయి విద్యా దీవెన కింద విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్సిళ్లు, పెన్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లి హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు పేరం రాధిక కిరణ్, మర్దాల రవిబాబు, యోగా మాస్టర్ కిరణ్‌కుమార్ శుక్రవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు బాగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం ఇందిరాంబ, పేరం వంశీ, మోహన్‌తేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

రేణిగుంట: మండలంలోని వెంకటాపురం పంచాయతీ అన్నాసామిపల్లి హైస్కూల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన దిశగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. యేటా తమ పాఠశాల విద్యార్థుల ఉన్నతికై సహాయ కార్యక్రమాలను చేపడుతున్న ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజును హెచ్‌ఎం సునీత గౌడ్ ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, కెజె కుమారి, పద్మావతి, మాధవి, శిరీష, నీలమ్మ పాల్గొన్నారు.



అన్నాసామిపల్లి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందిస్తున్న జూలియన్‌రాజు


పట్టుదలతో ఉన్నతస్థానాలు


కేవీబీపురం: విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సరస్వతీ పూజ అనంతరం హాల్ టికెట్లను అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవి, ఎంపీటీసీ సభ్యుడు అయ్యప్ప, నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, గిరి, రామ్మోహన్‌వర్మ, ఎంఈఓ లక్ష్మీపతి, ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కాసారంలో గడప గడపకూ ప్రభుత్వం

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): తొట్టంబేడు మండలం కాసారం సచివాలయం పరిధిలోని కొత్త ఎస్సీ వాడ, కొండ్రాజుపల్లి, అరుంధతీ వాడ, గొట్టిపూడి, ఎస్టీ కాలనీల్లో శనివారం మధ్యాహ్నం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి తెలిపారు. దీనికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరవుతారని వివరించారు.

కనుల పండువగా సీతారామ కల్యాణం





గ్రామోత్సవంలో సీతారాములు, కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

వరదయ్యపాళెం: మండలంలోని పెద్ద పాండూరులో వెలసిన శ్రీసీతా సమేత శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో గురువారం రాత్రి 10 గంటలు పైన కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. సమీప ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో విచ్చేసి భక్తులు కల్యాణాన్ని తిలకించి పులకించారు. ఆర్అండ్‌బీ విశ్రాంత ఇంజినీర్ పరంధామ్ రెడ్డి కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. అన్నదానం చేశారు.

వైభవం.. పట్టాభిషేకం

నవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు నిరంజనాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం పుష్ప పల్లకి ఊరేగింపు వేడుకగా జరిగింది.



సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

అతివలకు ఆర్థిక ఆసరా



పిచ్చాటూరు: వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: మహిళలు అన్నీ రంగాల్లో ఎదగాలన్నదే సీఎం జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నాగలాపురం టీఆర్ఆర్ కల్యాణ మండపంలో వైఎస్సార్ ఆసరా 3వ విడత కింద రూ.6.97 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 6,975 మంది అక్కచెల్లెమ్మలకు రూ.6.67 కోట్లను బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం సున్నావడ్డీ, ఆసరా, అమ్మఒడి, చేయూత వంటి వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఎంపీపీ సింధు, సర్పంచ్ సుధ, తహసీల్దారు ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పద్మజ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీ విజయమ్మ, ఏపీఎం సీతారామయ్య, వైస్ ఎంపీపీలు కుమారి, జాయిస్, సింగిల్ విండో చైర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, జేబీఆర్ మునిరత్నం, ఏఎంసీ డైరెక్టర్‌లు అలగేశన్, కులశేఖర్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కల్పన, పల్లి కొండేశ్వరాలయ బోర్డు సభ్యులు ఎస్ఎం సురేష్, దేశప్పన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగలాపురం: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు, ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరులో రూ.7.06 కోట్ల ఆసరా..

పిచ్చాటూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆసరా మూడవ విడత ద్వారా మండలంలోని 729 మహిళా సంఘాలకు రూ.7.06 కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. సీఎం జగనన్న చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఎంపీపీ హెచ్ రేఖ, జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ, ఏఎంసీ చైర్మన్ సునంద, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూదన్ రావు, ఏపీఎం వనిత, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణమ్మ, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేపీ భాస్కర్ నాయుడు, సచివాలయ కన్వీనర్ తొప్పయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్ సేవ

నారాయణవనం: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పద్మావతీ అమ్మవారికి ఊంజల్ సేవ నేత్రపర్వంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో స్వామి, అమ్మవార్లను మేల్కొపి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. 7 గంటలకు వెంకన్నకు, పద్మావతీ అమ్మవార్లకు శుక్రవార అభిషేకాలను నిర్వహించారు. సాయంత్రం పూజల అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన పద్మావతీ అమ్మవారు ఆలయ ప్రాకారంలో ఊరేగారు. అనంతరం ఊంజల్ మండపంలో గంట పాటు వేద, నాద, గాత్ర కచేరీల నడుమ ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



ఊంజల్ సేవలో పద్మావతీ అమ్మవారు

పౌష్టికాహారంతో ఆరోగ్యానికి రక్ష

నారాయణవనం: పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం వైఎస్సార్ క్రాంతి పథం మండల కార్యాలయ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ నగరి ప్రాజెక్ట్ అధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పోషకాల లోపంతో రక్త హీనతతో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. గర్భిణులు, బాలింతలు, చంటిపిల్లల నుంచి కిషోర బాలికల వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం, గుడ్లు, పాలు పంపిణీ చేయడమే కాకుండా క్రమం తప్పకుండా వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు సుదర్శనరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కృష్ణవేణి తదితరులు మాట్లాడారు ఎంపీడీవో గుణశేఖర్, వైద్యాధికారి దర్శిత్‌రాజ్, సీహెచ్‌వో శ్రీనివాసులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెలకట్టలేని అమూల్యమైన గ్రంథం భగవద్గీత

శ్రీకాళహస్తి: వెలకట్టలేని అమూల్యమైన గ్రంథం భగవద్గీత అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. ఆమెకు శుక్రవారం శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మునికృష్ణారెడ్డి భగవద్గీత గ్రంథాన్ని అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి సనాతన ధర్మాలను పాటించాలన్నారు. విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలకు విధిగా భగవద్గీతను అందులోని శ్లోకాలను నేర్పించాలని తెలిపారు.



పవిత్రారెడ్డికి భగవద్గీత అందిస్తున్న మునికృష్ణారెడ్డి

ప్రతి కూలీ 100 రోజులు పని చేయాలి



జీపాళెంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

రేణిగుంట: ప్రతిజాబ్‌కార్డుదారుడు ఉపాధి హామీ పథకం ద్వారా 100రోజులకు తక్కువ కాకుండా పనిచేసి ఉపాధిని పొందాలని జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సూచించారు. మండలంలోని జీపాళెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారికి రోజువారీ కూలీ మొత్తం పెంచిందని గుర్తు చేశారు. రోజుకు ఎంత కూలీ వస్తోందని వారిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పేదలకు ఈ పథకం జీవనోపాధిగా మారి ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. మండలంలో ఈ పథకం ద్వారా పనులు నాణ్యతతో జరుగుతున్నాయంటూ ఏపీవో జ్యోతిశ్రీని అభినందించారు. ఈ ఏడాది కూడా మరింత ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీవో జ్యోతిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ లీల, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అవసరాలకు ట్రాక్టర్ కొనుగోలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అవసరాల కోసం ఆలయ నిధులు రూ.8లక్షలు వెచ్చించి, ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. ఆలయంలోని వివిధ వస్తువుల రవాణా సేవల కోసం దీనిని కొనుగోలు చేసినట్లు పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఈ ట్రాక్టరుకు ఆలయ ఆవరణలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లికార్జునప్రసాద్, హరియాదవ్, మునిరెడ్డి, వేదపండితులు పాల్గొన్నారు.



ట్రాక్టర్‌తో పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు